ఈనాడు
అమరావతి
కృష్ణా
బుధవారం జనవరి 25, 2023 5



# నైపుణ్యాలతోనే ఉపాధి అవకాశాలు

**తేలప్రోలు(గన్నవరం గ్రామీణం):** తేలప్రోలు ఉషారామా ఇంజినీరింగ్ కళాశాలలో రెండ్రోజుల పాటు జరగనున్న జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ సింపోజియం-2023 ఫెస్ట్‌ను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. కళాశాల ఛైర్మన్, కార్యదర్శి సుంకర రాంబ్రహ్మం, అనిల్‌కుమార్‌ల ఆధ్వర్యంలో ఫెస్ట్‌ను ఏపీ ఉన్నతవిద్య కౌన్సిల్ ఛైర్మన్ కె. హేమచంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కళాశాల కార్యదర్శి అనిల్‌కుమార్, క్యాప్‌జెమినీ సంస్థ ప్రతినిధి మహంతేష్ మాట్లాడారు. అనంతరం అతిథిని ప్రిన్సిపల్ ప్రసాద్‌తో కలిసి యాజమాన్యం ఘనంగా సత్కరించింది.